



ప్రజాజ్యోతి
ఖమ్మం
మంగళవారం 2-4-2024 పేజీలు : 6

- ఒక్కో ప్రాంతంగా ఎండిపోతున్న బోర్లు
- తగ్గిన భూమి నీటి నిల్వల శాతం
- కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ నిర్వాకం అందులో సగభాగం
- నియంత్రణ శాఖల లోపమే నేడు శాపం
- అపార్ట్మెంట్ల వల్లే నీటి కొరత
- బోర్ వెల్స్ డిమాండ్లు

## సాగర్ కొట్లాట..సాగు,తాగు

# నీరు లేకుండా చేస్తోంది

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 1,ప్రజాజ్యోతి :** సాగర్ కాల్వలలో నీరు లేక చుట్టు పక్కల ప్రాంతలతో పాటు చాలా పలు ప్రాంతాల వారికి బోర్లు ఎండిపోయి వేసవి కాలం ముందే తాగు, సాగు నీటి కొరత తీవ్రత పెరగింది. ఇదే పరిస్థితి మరో నెలరోజులు ఉంటే ఖమ్మం గుమ్మం నీటి కొరతతో కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొంది.తెలంగాణా రాష్ట్రంలో వందల కిలోమీటర్ల పరిధిలో ప్రవహించే నాగార్జునా సాగర్ నీరు గత ప్రభుత్వ సమయంలో వివాదాస్పదమైనప్పటి నించీ సాగర్ కెనాల్స్ కి నీరు లేక తాగు, సాగు నీటికి గృహాలు, పంట పొలాలకి భూగర్భ జల శాతాన్ని పెంచుతూ నీటి ఎద్దడి లేకుండా చేసిన సాగర్ నీటి విలువ ఈరోజు తెలియపరుస్తుందా అంటే అవుననే చెప్పవచ్చు. గత కొంత కాలంగా సాగర్ నీరు రాకపోవడంతో సాగర్ కెనాల్ పరిసర ప్రాంతాలుగా ఉన్న ఇళ్ళు, పంటపొలాలకి నీరు లేక బోర్లు సైతం ఎండిపోయిన పరిస్థితి నెలకొన్నది. దాదాపు అన్ని చోట్ల ఒక్కో ప్రాంతంగా బోర్లు ఎండిపోతున్నాయి. వేసవి కాలం సమీపిస్తుండటంతో నీటి కొరత ఇప్పటికే స్పష్టంగా కనపడటం మొదలయ్యింది. బోర్లు ఎండిపోవడంతో పాటు మిషన్ భగీరథ నీరు..

5





2

## ఖమ్మం బార్ అసోసియేషన్

# అధ్యక్షుడుగా నేరెళ్ళ

## బీసీ కుల సంఘాల ఐక్య వేదిక

# కార్యక్రమంలో పాల్గొన్న తాండ్ర వినోద్ రావు

2

## త్రాగునీటి సమస్య రాకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి**




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి** రానున్న రెండు నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల మౌళిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సివిస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా...

5

## పోలింగ్ రోజున చేయవలసిన విధి విధానాలపై ప్రిసైడింగ్
# అధికారులు అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి**

పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తహాశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.



## బీసీ కుల సంఘాల ఐక్య వేదిక కార్యక్రమంలో పాల్గొన్న తాండ్ర వినోద్ రావు



**ఖమ్మం ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి**

ఖమ్మం 3 టౌన్ పరిధిలోని బోస్ సెంటర్ గ్రేయిన్ మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జిల్లా బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాల్గొని మాట్లాడారు . బీసీలకు ఏం చేయాలని ఆలోచన నరేంద్ర మోడీకి ఉందని ఆయన కూడా ఒక బీసీ సామాజిక వర్గం నుంచి వచ్చారని , వరల్డ్ లో నెంబర్ వన్ లీడర్ గా మోడీ ఉన్నారని . భారతీయ జనతా పార్టీ 400 స్థానాలలో కైవసం చేసుకోబోయే వాటిలలో ఖమ్మం ఒకటి ఉండాలని ఆకాంక్షించారు . నేను గెలిస్తే మీరు గెలిచినట్లే . ఎవరు ఎక్కువ తక్కువనే కాదు అందరూ సమానులే . తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ లను ముఖ్యమంత్రి చేస్తా అని ముందుగా ప్రకటించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ . మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని వారి అవసరాలు తీర్చడంలో ముందుఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకట నరసయ్య , ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆర్.వి.ఎస్ యాదవ్ , జ్వాల నరసింహా రావు , అంకతి పాపారావు , శాసనాల సాయిరాం , రుద్రగాని మాధవ్ , కొమ్మ మాధవ్ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు .

## ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నేరెళ్ళ

**ఖమ్మం లీగల్ ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి**





ఖమ్మం బార్ అసోసియేషన్కు గత నెల లో జరిగిన ఎన్నికల్లో ఖమ్మం పట్టణం నకు చెందిన నేరెళ్ళ శ్రీనివాసరావు బారి మెజారిటీ తో గెలుపొందారు. గత నెల లో జరిగిన ఎన్నికల లో మొత్తం ఓటర్ లు 946 గాను 757 మంది ఓటర్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే రోజు ఓట్లు లెక్కింపు సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాలు మేరకు ఓట్లు లెక్కింపు పక్రియ ను నిలిపి వేశారు. నిన్న బార్ కౌన్సిల్ ఆదేశాలు మేరకు మధ్యాహ్నం ఓట్లు లెక్కింపు పక్రియ ను ప్రారంభించి ఫలితాలు ను ఎన్నికల అధికారులు ప్రకటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా నేరెళ్ళ శ్రీనివాసరావు తమ సమిప ప్రత్యర్ది కన్నెబోయిన నాగేశ్వరరావు పై 352 ఓట్ల మెజార్టీతో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా చింతనిప్పు వెంకటేశ్వరరావు 289 ఓట్ల మెజార్టీతో గ్రంథాలయ కార్యదర్శిగా కన్నెగంటి గోపి 21 స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మిగిలిన పోస్ట్ ల కు గత నెలలో నే ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడు గా కె. ఉపేంద్ర రెడ్డి, జాయింట్ సెక్రటరీ గా కందే వెంకటేశ్వరరావు, కోశాధికారి గా ఎజ్జగాని శ్రీనివాసరావు, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి గా అలవాల యుగంధర్ రావు, మహిళా ప్రతినిధి గా తన్నీరు లలిత లు ఏకగ్రీవంగా ఎన్నికైనారని బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు న్యాయాధికారులను కలిశారు. సోమవారం సాయంత్రం ఎన్నికల అధికారి లు నూతన కార్యవర్గ సభ్యులు తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులు గా మారగాని శ్రీనివాసరావు , కూరపాటి శేఖర్ రాజు , రాయల పావెల్ లు ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. నూతన కార్యవర్గ సభ్యులు కు పలువురు సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

## మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులకు వినతి పత్రము



**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి.**

ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరా లో గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న తాగునీరు దొరకక తీవ్ర అవస్థలు పడుతున్న పేదరికం సమస్యలు తెలుసుకుని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత నెల రోజులుగా తాగునీరు సరఫరా లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మంచినీరు సరఫరా ఉదయం వస్తుందో మధ్యాహ్నం వస్తుందో రాస్తున్నదో తెలియక కళ్ళు కాయలు కాస్తున్నాయని ఎదురుచూసిన రోజు మంచి నీరు రాదని సమయపాల లేకుండా రాత్రి 11 గంటలకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని నిద్రించే సమయంలో నీటి సరఫరా చేయుట వలన మహిళలు అనేక ఇబ్బంది గురుగుచున్నారని తక్షణమే మంచినీటి సరఫరాని సకాలంలో విడుదల చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని అధికారులు డిమాండ్ డిమాండ్ చేయటం జరిగినది మంచినీటి సరఫరా లో పాలకులు అధికారులు విఫలం చెందాలని మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగినది . ఈ వినతి పత్రము కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వేల్పుల సుధాకర్ , బీసీ సెల్ జిల్లా కన్వీనర్ దాసరి మధుసూదన్ రావు , అధికార ప్రతి ధనియాకుల వెంకన్న నారాయణ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్ , దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేల నాగరాజు , టూ టౌన్ ఉపాధ్యక్షులు రవి గౌడు , శ్రీ వెంకట టూ టౌన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , కొప్పుల లక్ష్మీనరసింహం తదితరులు డిప్యూటీ కమిషన్ సంపత్ కుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.

# గ్యాస్ బండి-ఆటో ఢీ

**ముగ్గురికి గాయాలు**

**108 వాహనంలో ఆస్పత్రికి తరలింపు**



**కారేపల్లి,ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:** ఎదురె దురుగా వస్తున్న గ్యాస్ వాహనము-ప్యాసింజర్ ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.సోమవారం సింగరేణి మండల పరిధిలోని క్రాస్ రోడ్ సమీపంలో క్రాస్ రోడ్ నుంచి వెళ్తున్న గ్యాస్ బండి సింగరేణి మండల పరిధిలోని కొత్తతండా నుండి ఖమ్మం ఆస్పత్రికి ముగ్గురు కుటుంబ సభ్యులతో వెళుతున్న ప్యాసింజర్ ఆటో ఢీకొన్నాయి.ఈ ఘటనలో ఢీ కొట్టిన బడిన ఆటో బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు అజ్మీర భీముడుకి తీవ్ర గాయాలు కాగా అతని కుమారుడైన ఆటో డ్రైవర్ నాగరాజు,తీవ్ర గాయాల పాలైన భీముడు భార్య మారోనికి గాయాలయ్యాయి. ప్రమాదాల్లో గ్యాస్ బండి ముందు బాగం నుజ్జు నుజ్జు కాగా,ఆటో కూడా అద్దాలు పగిలి ధ్వసమైంది.వెంటనే గాయపడిన వారిని 108 వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ వితరణ"

**చింతకాని. ఏప్రిల్1(ప్రజాజ్యోతి)'**




మండలంలో రామకృష్ణాపురం ఉన్నత పాఠశాలకు హైదరాబాదు లోని నోష్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో 1,84,000/-లక్షల రూపాయలు విలువ చేసేటువంటి కుర్చీలు, బల్లలు, గ్రీన్ బోర్డ్స్, తదితర కార్యాలయ ఫర్నిచర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవిదేవి కి సోమవారం అందజేశారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించినందుకు ఈ సందర్భంగా ల్యాబ్స్ ప్రతినిధులను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ల్యాబ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ మారుమూల పల్లెలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించడమే ప్రధాన ఉద్దేశం తో మేము పనిచేస్తున్నామని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ చౌడ%శ్% కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరవల్లి.మాధవిదేవి, ఉపాధ్యాయులు సింహాద్రి. రమేష్, తిప్పారెడ్డి. ఉపేందర్ రెడ్డి, కోమ్మినేని. కృష్ణ, అలవాల. వీరభద్రం, తోట. కర్ణ గోపాల్, అలవాల. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవు

**చింతకాని. ఏప్రిల్1( ప్రజాజ్యోతి)**

బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని అంగన్వాడి టీచర్ కుంభ అరుణ హెచ్చరించారు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలించేందుకు గ్రామంలో ప్రధాన కూడలిలో విద్యార్థులచే ర్యాలీ సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లిళ్లు జరిపితే వాటిని అడ్డుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఎవరైనా గ్రామంలో బాల్య వివాహాలు చేసినట్లయితే తక్షణమే ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాజేశ్వరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామకంఠం చెరువులను కాపాడకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్**

**తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండల గ్రామాల పరిదిలో తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్. దశరధ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ స్థానిక నీటి కుంటలు చెరువుకు కొందరు ప్రబుద్ధులు గత గులాభీ పాలనలో కబ్జా చేసి భూములు లేకున్నా 2016 బి2017సం,,లో రెవిన్యూ వసూల్ దార్ల సహాయ సహకారాలతో కె సీ ఆర్ రైతు బందు పాసుపుస్తకాలు సాగు భూములు అనీ పోంది, వాటిలోనే చేపల చెరువులను నిర్మించి మచ్చకార్లుగా ఆ చెరువులకు వక్ర మార్గంలో ఋణములు పొందినట్లుగా విశ్వాసనియ సమాచారం. సోమవారం సంగటనలు పరిశీలించి మా గ్రామ పంచాయితీ రంగం బంజరు పరిదిలో గల సాయి చెరువునూ పరిశీలించి సదరు కొలనునూ కాపాడాలి అంటూ తల్లాడ ఐబి అధికారి వి, శ్రీనివాసరావుకీ



మెమొరాండం అందించిన స్థానిక గ్రామస్తులు రైతులు ఎల్ హేచ్ పీ యస్ నాయకులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు రవి నాయక్, కల్లూరు మండల భానోతు నందు నాయక్, భూక్యా శ్రీను నాయక్, యస్ జీ ఓ మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ,, నిర్వాహకులు ఇస్నపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 2025 నాటికి గ్రామా పంచాయతీలను టిబి రహిత గ్రామా పంచాయతీలుగా మార్చుదాం

**కల్లూరు ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):** మండలంలోని వాచ్య నాయక్ తండ గ్రామ పంచాయతీలో సోమవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు,డాక్టర్ ఇస్రాత్ తబుసం ఆధ్వర్యంలో వాచ్యానాయక్ తండ గ్రామంలో హెల్త్ క్యాంప్ విచ్చేసిన వృద్ధులు డయాబెటిక్,బిపి,పరీక్షలు నిర్వహించి వాచ్యా నాయక్ తండ గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ శ్రీకర్,టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి గ్రామ పంచాయతీని టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కళ్ళెపరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు. టిబి వ్యాధి లక్షణాలు రెండు వారాలపై పడి దగ్గు జ్వరం రావడం రాత్రి సమయంలో చెమటలు పట్టడం ఆకలి



లేకపోవడం బరువు తగ్గడం ఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నివారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జాగ్రత్తలు, తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి తెలియజేశారు.టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్,పంచాయతీ సెక్రెటరీ ముత్తరావు,నర్సింగ్ ఆఫీసర్ సదా, ఆశా కార్యకర్త రమదేవి, పాల్గొన్నారు.

# ముదిగొండ చైనా ఫ్యాక్టరీ జిల్లా రైతులు నుంచి మిర్చి కొనుగోలు చేయాలి

**- ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేయాలి - తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి**

**ముదిగొండ ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి)** ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణం చేసిన చైనా మిర్చి ఫ్యాక్టరీ యాజమాన్యం ఖమ్మం జిల్లాలో రైతులు నుంచి మిర్చి కొనుగోలు చేయాలి అని ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు తాత్కాలికం గా నిలుపుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో మిర్చి పంట సాగు అవుతుంది అని స్థానిక రైతుల నుంచి



కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి మిర్చి కొనుగోలు చేయడం వల్ల సరైన ధర రాక ఖమ్మం జిల్లా రైతులు నష్టపోతున్నారు అని అన్నారు, యాజమాన్యం దృష్టి కి ఖమ్మం జిల్లా రైతులు నుంచి మిర్చి కొనుగోలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం బృందం తీసుకువచ్చింది అన్నారు ఇప్పటికైనా యాజమాన్యం స్థానిక రైతుల నుంచి మిర్చి కొనుగోలు చేయాలి అని లేనిచో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, చింతనిప్పు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి** జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ఆదేశానుసారం జిల్లాలో రబీ సీజన్ కు గాను అధికారులు 157 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ ఆధ్వర్యంలో 34 సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 96 మరియు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 27 మొత్తం 1507 కేంద్రాలను ప్రారంభించారు. ఈ సంవత్సరం రైతులు వరి పంటను 41,477 హెక్టార్లలో పండించారని, ఈ సంవత్సరం 1,24,000 మెట్రిక్ టన్నుల



ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందన్నారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని గ్రేడ్ ఏ 2203 మరియు 2183 రకం ధాన్యాలకు గాను, ప్రభుత్వం నిర్ణయించిన ధరను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు, ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..?

## మీ ఆరోగ్యం అంతే సంగతి తస్మాత్ జాగ్రత్త

**ఖమ్మం ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి :**
ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యురీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది.కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది.అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్



బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది.ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొనక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నవోదయ స్కూల్ ప్రవేశానికి లాస్య ఎంపిక

## ఆనందంలో తల్లిదండ్రులు

**ముదిగొండ ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి)**
మండలపరిధిలో మేదేపల్లి గ్రామానికి చెందిన నూకల లాస్య ఐదవ తరగతి విద్యనభ్యసిస్తుంది. పాలేరు నవోదయ పాఠశాలలో విద్యనభ్యసించాలంటే ఆరో తరగతి ప్రవేశానికి పరీక్ష ప్రభుత్వం నిర్వహిస్తుంది.లాస్య ఆరో తరగతి నవోదయ ఎంట్రన్స్ కు కూసుమంచి లో ఇష్టంతో కోచింగ్ తీసుకొని,కష్టపడి నవోదయ పరీక్షలు రాసే ఉత్తీర్ణత సాధించి లాస్య నవోదయ స్కూల్ ప్రవేశానికి ఎంపికైంది.లాస్య తల్లిదండ్రులు రమణ,మణి కూతురు చదువుకే వ్యయ ప్రయాసలకోర్చి లాస్య చదువు,ఎంట్రన్స్ పరీక్ష కోసం ఎంతో తపించి నిర్విరామంగా కృషి చేశారు. కృషి దగ్గ ఫలితం కూతురు లాస్య సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయటంతో తల్లిదండ్రుల



ఆనందానికి అవధులు లేవు.ఎంట్రన్స్ లో ఉత్తీర్ణశాతం సాధించి నవోదయ పాఠశాల ప్రవేశానికి ఎంపికైన లాస్యను తల్లిదండ్రులు గ్రామస్తులు,సోమవారం అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.నవోదయ పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యా వరకు చదువు కొనసాగించవచ్చు.కాగా బాణాపురం గ్రామానికి చెందిన మరికంటి కోమల్ గౌడ్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ఎంట్రెన్స్‌ఉత్తీర్ణశాతం సాధించి ఎంపికయ్యారు. నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపికైన కోమల్ గౌడ్ ను బాణాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మాధవరావు,తల్లిదండ్రులు,గ్రామస్తులు, అభినందించి,శు భాకాంక్షలు తెలిపారు.

# సత్సంగం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై



**కారేపల్లి,ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:**
సత్సంగాలతో నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతమైన జీవన విధానం లభిస్తుందని కారేపల్లి ఎస్సై రాజారాం అన్నారు.మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో పెద్దమ్మ తల్లి సత్సంగం ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం ఈ చలివేంద్రాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సత్సంగం ఏర్పాటు చేయడం గ్రామాలకు మంచి పరిణామం అని పేర్కొన్నారు. సత్సంగాలతో నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతమైన జీవన విధానం లభిస్తుందన్నారు.ఎండాకాలంలో మండల కేంద్రానికి అనేకమంది ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర ఏర్పాటు నిర్ణయం అభినందించదగ్గ విషయం అన్నారు.సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సత్సంగం సభ్యులు మైలవరపు సాయి భరత్,చిన్ని శ్రీనివాసరావు,సూర్యదేవర వెంకటేశ్వర్లు,చౌడవరపు రమేష్,ఓరుగంటి రాజు,చిరునోముల రామారావు, ఎర్ర చక్రపాణి,తురక నారాయణ,చిరునోముల మధుబాబు,కంచి రమేష్,పేర్ని వెంకటేశ్వర్లు, మైలవరపు లావణ్య,ఓరుగంటి మాధవిలత, చౌడవరపు కవిత,మంజులబబ్,గిరి,పూజారి మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల సమస్యల కోసం కృషి

**టీజీపిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరకాల విజయ్ కుమార్**

**ముదిగొండ ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి)**



గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం టిజిపిఎ కృషి చేస్తుందని, తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసి యేషన్ (టిజిపిఎ) రాష్ట్ర ఉపాధ్య క్షులు వరకాల విజయకుమార్ అన్నారు. టిజిపిఎ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ముదిగొండలో సోమవారం గురుకుల పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థుల సంక్షేమం, విద్యారంగ సమస్యల సాధనకు పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ పర్యవేక్షణ చేస్తుందన్నారు. అనంతరం టిజిపిఎ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో టిజిపిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యాతాకుల ఈదయ్య,జిల్లా ఇన్చార్జి కోటా లోకేష్,టిజిపిఎ సభ్యులు కట్టకూరి సురేష్,కట్టకూరి శ్రీను,కట్టకూరి ఉమారావు, బలంత వీరబాబు,ఇరుకు వెంకటేశ్వర్లు,ఇరుకు ఉపేందర్,తుడుము నాగేశ్వరరావు, కొమ్ము రవి, ఉసికల ఉపేందర్,వడ్డే నరసయ్య,దోమల అశోక్, దోమల అనూష,కొమ్ము బేబీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చివేత



**కారేపల్లి,ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి**
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల సినిమా హాల్ సెంటర్లో ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న గుంతలను సోమవారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ ఆధ్వర్యంలో పూడ్చించారు.ఇటీవల ప్రధాన రహదారిపై ఆర్అండ్బి రోడ్డుకి కింది భాగంలో ఉన్న నీటి పైపులు పగలడంతో మంచినీరు వృధాగా ప్రధాన రహదారి వెంట ప్రవహిస్తుండడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్ర,పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మరమ్మతులను చేపట్టారు.ఈ గుంతలతో వాహదారులకు ఇబ్బంది కలగకుండా టోనీ వీటిని పూర్తిస్థాయిలో పూర్తి చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్సై కొండలరావు**

**తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి న్యూస్):**



తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నూతనకల్ ప్రీమియర్ లీగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను తల్లాడ ఎస్సై కె. కొండలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని చెడు అలవాటులకు దూరంగా ఉంటూ, గ్రామ గ్రామ అభివృద్ధిలో యువత భాగ్యస్వామ్యులు అవ్వాలని ఆయన కోరారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణపు వెంకటయ్య, వరి కొల్లి రమేష్, ఎన్. పి .ఎల్ టోర్నీమెంట్ నిర్వాహకులు సలీం సుందర్,వంశీ,నెల్లూరి అనిల్,ఉదయ్ కిరణ్, తరుణ్ సాయి, క్రికెట్ ప్లేయర్స్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించగలరు

**విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి :**



మండల పరిధిలోని విద్యుత్ అంతరాయం కు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్ తెలియజేశారు ఏప్రిల్ 2 వ తేదీన ఉదయం 7 గంటల నుండి 13:00 వరకు పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయి పేట, సబ్ స్టేషన్ల పరిధిలో లైన్ల మరమ్మత్తులు ఉన్నందున ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో గ్రామాలైన పిండిప్రోలు, వెదుల్ల చెరువు, తిమ్మక్కపేట, తాళ్ళచెరువు, తేట్టెలపాడు, గోపాలపురం, తిప్పారెడ్డిగూడెం, హైదర్ సాయిపేట, పడమటి తండా మొదలగు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్ తెలిపారు ఆ పరిధిలోగల వినియోగదారులు ప్రజలు సహకరించగలరని కోరారు.

## సొమ్మసిల్లిన వృద్ధురాలిని చేరదీసిన ఆర్కే ఫౌండేషన్

**కుటుంబ సభ్యుల సమాచారం ఇవ్వాలని ప్రకటన**





**మధిర ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి**

వడదెబ్బతో సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలిని చేరదీసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా మధిర పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద గుర్తుతెలియని వృద్ధురాలు ఒక ఇంటి ముందు సొమ్మసిల్లి పడి పోయింది చుట్టుపక్కల వారు చూసి తగు సపరియలు చేసి ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి మధిర టౌన్ పోలీస్ వారికి తెలియజేయగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలికి వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమానికి తరలించడం జరిగింది. దయచేసి వృద్ధురాలి సమాచారం తెలిసినవారు మధిర టౌన్ పోలీస్ వారికి గాని ఆర్కే ఫౌండేషన్ వారికి కానీ తగు సమాచారం ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలియజేశారు వృద్ధురాలు వివరాలను ఈ నెంబర్ కు సంప్రదించాలని వారు తెలిపారు7702649709.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి):**

మండలంలోని బావుపేట గ్రామంలో ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ ఆధికారి రాజ్ కుమార్ సోమవారం సహకార సంఘం సీఈవో తిరుపతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకొని మద్దతు ధరతో పాటు దళారుల మోసాల నుండి రక్షణ పొందాలని సూచించారు.

## సాగర్ కొట్లాట..సాగు,తాగు... (మొదటిపేజీ తరువాయి)

రోజు విడిచి రోజు వస్తుండటంతో నీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి తవ్వకంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడం వల్లనే నగరంలో నీటి కొరత ఏర్పడుతుందని ఇష్టా రాజ్యంగా బోర్లు ఎంత లోతుకైనా తవ్వుకునే విధానం వల్లనే భవిష్యత్తులో మరింతగా సమస్య ఎక్కు అయ్యేందుకు అవకాశం ఉందనేది ప్రజల వాదన. అపార్ట్ మెంట్ల వారు ఇష్టారీతిన బోర్లు వేయడం వందల కొద్దీ లోతులకి తవ్వించడం వల్లనే నగరంలో దాదాపు అపార్ట్ మెంట్ చుట్టూ ఉన్న బోర్లు ఎండిపోవడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.కార్పొరేషన్ వారు ఇళ్ళకి అనుమతులు ఇచ్చే ముందే ఎఆర్ ఎస్ ఆర్టిఫిషియల్ రీచార్జి సిస్టం. (ఇంకుడు గుంతలు నిర్మాణం) అనే దాని ప్రకారం ఇల్లు నిర్మిస్తూ దానికి సంబందించిన చోటు వద్ద వారు ఫోటోలు దిగి వీరికి ఇచ్చిన తరువాతనే మిగిలినఅనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అవేవీ పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇల్లుల మంజూరు వల్ల సగం పైగా నీరు వృధాగా పోతున్నది. వేస్టేజ్, వర్షపు నీరు సైతం మురుగు కాల్వల ద్వారా బయటకి వెళ్ళడం వల్ల ఆ ఇంటివారు బోర్లలో నీరు ఎండిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికైనా ఇళ్ళు మంజూరు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే కోరి ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లేనని రిటైర్డ్ అధికారులు తెలుపుతున్నారు. బోర్ వెల్స్ అన్ని అనుమతులతో బోర్ల మిషన్లు రన్ చేయాలి కొన్నింటికి వారు విరుద్ధంగా నడుపుతున్నా అడిగే వారు లేకపోయే సరికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. బోర్లు వేసేందుకు ఫీట్ కి తొంబై, వంద చొప్పున తీసుకొంటూ ఆపై కేసింగ్ పైపులకి మరో రేట్ల విషయంలో అదుపు లేకుండా ఇష్టారీతిన చెప్పడంపై కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బోర్లు వేసుకోవాలంటే సామాన్యుడికి చుక్కలు కనిపిస్తున్నాయి, నీటి ఎద్దడిని అధిగమించే ప్రణాళికలు రూపొందిస్తూ అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా... (మొదటిపేజీ తరువాయి)




అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ లో తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్దంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, క్షేత్రస్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కాగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు పునఃప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సి.ఇ.ఓ. వినోద్, ఎస్.ఇ.పి.ఆర్. చంద్రమౌళిశ్వరరావు, మిషనభగీరథ ఎస్ఇ సాధాశివ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల, జిల్లా పౌర సర్పరాల అధికారి చందన్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్స్ శ్రీలత, జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మాలతీ, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, తదితర జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.